# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



ఫకీర్ పేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ప్రచారం ఊరేగింపులో మహిళలు

- కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసగాళ్లు
- తెలంగాణను కాపాడుకుందాం
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- దుబ్బపల్లిని దత్తత తీసుకుంటానని హామీ

కరీంనగర్ రూరల్: నవంబర్ 18 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ కోరారు. కరీంనగర్ మండలంలోని దుబ్బపల్లి, ఫకీర్‌పేట, జూబ్లీనగర్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించగా, మహిళలు పెద్ద ఎత్తున తరలివవచ్చి, బొట్టు పెట్టి, మంగళహారతులు పట్టి డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఆయా చోట్ల మంత్రి మాట్లాడుతూ.. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ నాలుగున్నరేళ్ల నుంచి ఒక్క గ్రామానికీ వచ్చింది లేదని, మళ్లీ ఎన్నికలు రాగానే మాయ మాటలు చేప్పేందుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని, ఓటు వేయించుకొని మాయమవడం తప్ప వారు చేసిందేమీలేదని ధ్వజమెత్తారు. తాను ఎల్లప్పుడూ ప్రజల కళ్ల ముందే ఉన్నానని, ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటున్నానని గుర్తు చేశారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ మన బతుకులు చీకటిమయం చేసిందని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ పార్టీలనీ, తెలంగాణకు దోచుకునేందుకు వస్తున్నారనీ, వారి మాటలు నమ్మితే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందనీ, కేసీఆర్‌ను ఓడించడమే లక్ష్యంగా సీమాంధ్ర నాయకులతో కలుస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ లేని తెలంగాణ అగం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దుబ్బపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని, గ్రామంలోని దళితులందరికీ దళితబంధు పూర్తిగా ఇస్తానని, మిగిలిన వారందరికీ బీసీబంధు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఫకీర్‌పేట–నగునూర్, జూబ్లీనగర్–ఫకీర్ ఫేట, చామనపల్లి–ఫకీర్‌పేట, చాకుంట – జూబ్లీనగర్ వరకు రోడ్లు నిర్మించామని, దుబ్బపల్లిలో నూతన గ్రామ పంచాయతీ నిర్మిస్తున్నామని, గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచారంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పీ శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచులు సిరిగిరి దుర్గ, కటకం నందయ్య, రుద్ర భారతి, రాములు, ఎంపీటీసీ చల్ల రామక్క, లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, దాడి సుధాకర్, జువ్వాడి రాజేశ్వర్‌రావు, పెద్ది రమేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, గాండ్ల కొమురయ్య, పబ్బతి రంగారెడ్డి, వొల్లాల సుదర్శన్‌రెడ్డి, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు సొంరెడ్డి మునిరెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో తిలకం దిద్ది మంత్రిని ఆశీర్వదిస్తున్న మహిళలు



జూబ్లీనగర్‌లో గజమాలతో గంగుల కమలాకర్‌ను సన్మానిస్తున్న గ్రామ నాయకులు

# సీఎం సభను విజయవంతం చేయాలి



పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్
- ఏర్పాట్లపై పార్టీ నాయకులతో సమీక్ష

మానకొండూర్ రూరల్, నవంబర్ 18: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 20న తిమ్మాపూర్ మండలంలో జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండలాధ్యక్షులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలన్నారు. మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని శంకరపట్నం, గన్నేరువరం, ఇల్లంతకుంట, మానకొండూర్, తిమ్మాపూర్, బెజ్జంకి మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చేలా చూడాలని ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, నాయకులకు వినోద్ కుమార్ సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు

తిమ్మాపూర్, నవంబర్ 18: ఈ నెల 20న జరిగే మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఇందుకోసం మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సుమారు పదెకరాల్లో సభా ప్రాంగణం, వంద మందికిపైగా కూర్చోవడానికి వీలుగా వేదిక, సుమారు లక్ష మంది సభకు రానుండగా, అందుకనుగుణంగా టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సభా ప్రాంగణానికి కూతవేటు దూరంలోనే హెలిప్యాడ్‌ను నిర్మిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు పనులను పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణ ఆవరణను సీపీ అభిషేక్ మహంతి శనివారం పరిశీలించారు. సభ వద్ద ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి సిబ్బందితో నిత్యం గస్తీ నిర్వహిస్తున్నారు.



తిమ్మాపూర్: మహాత్మానగర్‌లో స్టేజీ వేస్తున్న కార్మికులు



గాలిపెల్లిలో మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి

ఇల్లంతకుంట, నవంబర్ 18: 'బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం.. గత తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి.. కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం.. అని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శనివారం ఆయన జవారిపేట, గాలిపెల్లి, ఆరెపల్లి, చింతలకుంట, సోమారంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకే ఓటేయాలన్నారు. దొంగ మొక్కులు, సాధ్యంకాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఇక్కడికి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం అధికార దాహంతోనే మాయమాటలు, అమలుకాని హామీలు ఇస్తున్నదని ఆరోపించారు. 50ఏండ్లు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధిని, బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలోనే చేసి చూపించామన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణురావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, సర్పంచులు మల్లుగారి వాణి, చింతలపెల్లి తిరుపతిరెడ్డి, కాచం శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, పీఏసీఎస్, ఏఎంపీ డైరెక్టర్లు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపద వస్తే అండగా ఉంటా



పెద్దపాపయ్యపల్లిలో ప్రచారంలో మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

- హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 18: 'ఆపద వస్తే తోబుట్టువులా అండగా ఉంటా. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా' అని హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి మండలంలోని చిన్నపాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి, పట్టణ పరిధిలోని దమ్మక్కపేట, ఇప్పల నర్సింగాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే రూ. వెయ్యి కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణను సీఎం కేసీఆర్ అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు, రైతు బంధు, బీమా లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్టీకే ఓటు వేస్తే అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు.

### తెలంగాణను కాపాడుకోవాలి: పెద్దిరెడ్డి

తెలంగాణ రాష్ట్రం రాక ముందు కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పాలించిందని, అయినా ఎలాంటి అభివృద్ధి జరుగలేదని బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే అభివృద్ధి జరిగిందని, దీన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన రాబందులు వస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తగా లేకుంటే నష్టం జరుగుతుందని హెచ్చరించారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని, సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రెడ్డి, సర్పంచులు దేవేంద్ర–కొండల్‌రెడ్డి, రజిత–దయాకర్‌రెడ్డి, నిరోషా–కిరణ్‌కుమార్, ఎంపీటీసీలు శిరీషా–ముకుందారెడ్డి, అనిత–వెంకట్, పార్టీ మండలాధ్యక్షుడు సంగెం ఐలన్న, నాయకులు పొల్సాని రజనీకాంత్‌రావు, రవీందర్‌రావు, పోరెడ్డి వెంకటకిషన్‌రెడ్డి, శంతన్‌రెడ్డి, రమణారెడ్డి, నరెడ్ల భాస్కర్‌రెడ్డి, బండ శ్రీనివాస్, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.